# RS1 111

**B.A. DEGREE EXAMINATIOPNS-DECEMBER, 2023**
**FIRST SEMESTER**
**PART-I**
**GENERAL TELUGU**
**PAPER I: సాహితీ సౌరభం**
**(New Regulations 2023-24)**

**Time : 3 Hours** **MARKS : 70**

**I.ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి.** **5 X 4 = 20**

**అ). ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించండి.**

1. బహుధనధాన్య... దుర్గముల్.
2. ముప్పు ఘటించి... వీని భరతావని వీని సేవకు

**ఆ). క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి.**

1. రక్షించితే ధరాజనులకు గర్ణగోచరము గాకుండన్.
2. కృతమెఱిగెడు పతియె జగజ్జనులనెల్ల బరిపాలించున్.
3. కడిగి కరుణింప లేదయ్యె గగనగంగ
4. జన్మమెత్తె భరతోర్వరకుం గడగొట్టు బిడ్డఁడై.

**ఇ). క్రింది వానిలో ఐదింటికి సంధికార్యములు తెలపండి.**

| | |
|---|---|
| 1.పరోపకారం | 2. క్షుధాలనలము |
| 3.చక్రాంగన | 4. నరేంద్ర |
| 5.శతైక వృద్ధి | 6.అభ్యంతరం |
| 7.ముద్దవోలె | 8. భార్యయేల |

**ఈ).క్రిందివానిలో ఐదింటికి విగ్రహవాక్యములు వ్రాసి ఏ సమాసములో తెలపండి.**

| | |
|---|---|
| 1.సాధుజనులు | 2. ధనధాన్యములు |
| 3. అధర్మం | 4. పద్మముఖి |
| 5. నల్దిక్కులు | 6. గోవర్ధనాద్రి |
| 7. చోరభయము | 8. ధనలోభము |

**ఉ). క్రింది పద్యంలోని అలంకారాన్ని తెలిపి, లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.**

ఆ అభాగ్యుని రక్తంబు నాహరించి
యినుపగజ్జెల తల్లి జీవనముసేయు
గసరి బుసకొట్టు నాతని గాలి సోక
నాల్గు పడగల హైందవ నాగరాజు

(లేదా )

అర్థాంతరన్యాసం అలంకారాన్ని నిర్వచించి, లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

**ఊ). క్రింది పద్యపాదమును గురులఘు నిర్దేశ పూర్వకముగా గణవిభజన చేసి, యతిప్రాసలు గురించి ఏ పద్యపాదమో వివరించునది.**

వదల క బుద్ధి నంత ర రి వర్గ ము నోర్చి జితేంద్రియుండపై

(లేదా)

మత్తేభము పద్య లక్షణములను తెల్పి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

**ఎ).** కళ్యాణ సుందరీ జగన్నాథం గురించి పరిచయం చేయండి.

**ఏ).** త్రిపురనేని గోపిచంద్ రచనలను పరిచయం చేయండి.

**ఐ).** తిరుపతిలో మానవల్లి చేసిన సాహిత్యసేవను వివరించండి.

**ఒ).** అసమర్థుని జీవయాత్ర నవలా నేపథ్యాన్ని రాయండి.

**ఆ -విభాగము**

**II. ప్రతిభాగంనుండి ఒక్కొక్క ప్రశ్నకు జవాబు రాయండి. 5 x 10 = 50**

**అ). క్రింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి.**

కడుఁ జనువాఁడు నై పురుషకారియు దక్షుడు నైన మంత్రి పెం
పడరఁగ రాజపుత్రుల మహాధనవంతులఁ జేసి వారితో
నొడఁబడి పక్ష మేర్పడఁగ నుండఁడుగా, ధన మెట్టివారికిం
గడుకొని చేయకుండునె జగన్నుత గర్వము దుర్విమోహమున్.

(లేదా)

ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించుఁగాని దుః
ఖితమతులైన పేదల పకీరుల శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్ప దీ భరతమేదిని ముప్పది మూఁడుకోట్ల దే
వత లెగవడ్డ దేశమున భాగ్య విహీనుల క్షుత్తు లాఱునే

**ఆ).** ఉద్యోగుల నియామకంలో రాజులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

(లేదా)

గబ్బిలం పాఠ్యభాగ సారాంశాన్ని తెలుపండి.

**ఇ).** అలరాస పుట్టిళ్ళు కథానికను గురించి విశ్లేషణాత్మకంగా రాయండి.

(లేదా)

అలరాస పుట్టిళ్ళులో అక్కమ్మ పాత్రకు గల ప్రాముఖ్యతను రాయండి ?

**ఈ).** అసమర్థుని జీవయాత్ర నామౌచిత్యాన్ని రాయండి ?

(లేదా)

సీతారామారావు వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

**ఉ).** మానవల్లి రామకృష్ణగారి జీవిత విశేషాలు తెలపండి.

(లేదా)

వేటూరి ప్రభాకరశాస్త్రి తిరుమల రామచంద్రగార్ల సాన్నిహిత్యాన్ని తెలిపే సన్నివేశాలను వివరించండి.